www.nagaranijam.com PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

| సంపుటి : 13 | సంచిక : 252 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 1,సోమవారం,డిసెంబర్,2025 | పేజీలు : 4+4 | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 252 | Rangareddy | Editor : Yela.Purushotham | 1,Monday,December,2025 | Pages : 4 +4 | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జగిత్యాల ఆర్డీవో మధుసూదన్



రాయికల్ నవంబర్ 30 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నిర్వహిస్తున్న నామినేషన్ కేంద్రాలను ఆదివారం జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి తగు సూచనలు చేశారు. వారి వెంట ఎంపీడీవో చిరంజీవి, ఎం పి ఓ సుష్మ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పద్మయ్య, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీని ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నేత రాచమల్ల సురేష్

**విరాహత్ అలీని మర్యాదపూర్వకంగా కలుసుకున్న రాచమల్ల సురేష్**





రాజేంద్రనగర్,నవంబర్ 30(నగరనిజం ప్రతినిధి):టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా సీనియర్ నేత రాచమల్ల సురేష్ ఘనంగా సన్మానించారు. అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్యలో వారధిగా పనిచేసే జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని సురేష్ ప్రకటించారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ తో పాటు రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ సలీం పాషా దాడుల నివారణ కమిటీ సభ్యుడు భీమయ్య, రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షుడు దామోదర్ రెడ్డి తదితర యూనియన్ నేతలు ఆదివారంనాడు శంషాబాద్ లో పర్యటించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీని కాంగ్రెస్ సీనియర్ నేత రాచమల్ల సురేష్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో తొలిసారిగా శంషాబాద్ లో పర్యటించిన విరాహత్ అలీని సురేష్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ప్రజా సమస్యల వెలికితీతలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని సురేష్ కొనియాడారు. నిరంతరం పని ఒత్తిడిలో అనారోగ్యానికి గురవుతున్న జర్నలిస్టులకు ప్రభుత్వ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీని కలుసుకోవడం పట్ల సురేష్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ సలీం పాషా, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి మంచర్ల శ్రీనివాస్, దాడుల నివారణ కమిటీ సభ్యుడు భీమయ్య, రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు బొడ్డు మనోహర్,మహమూద్ అలీ ఖాన్, ముస్తఫా, మన్నే మధు కిరణ్, నరసింహ యాదవ్, మహేందర్ గౌడ్, స్థానిక యువనేత వినయ్ తదితరులు ఉన్నారు.

## శంషాబాద్ వి6 జర్నలిస్ట్ నర్సింగ్ త్వరగా కోలుకోవాలి - ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**యూనియన్ నేతల ద్వారా నర్సింగ్ ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్న శ్రీనివాస్ రెడ్డి**

**జర్నలిస్టు నర్సింగ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష**

**జర్నలిస్టులకు హెల్త్ కార్డుల మంజూరు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని శ్రీనివాస్ రెడ్డి భరోసా**





రాజేంద్రనగర్,నవంబర్ 30(నగరనిజం ప్రతినిధి):గుండెపోటుతో తీవ్ర అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శంషాబాద్ వి6 జర్నలిస్ట్ మంచర్ల నర్సింగ్ రావు త్వరగా కోలుకోవాలని తెలంగాణ ప్రస్తాకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. నర్సింగ్ యోగక్షేమాల గూర్చి ఆయన టీయూడబ్ల్యూజే యూనియన్ నేతలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు జర్నలిస్టు నర్సింగ్ కుటుంబ సభ్యులకు స్వయంగా ఫోన్ చేసిన ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.... దేవుడి దయతో నర్సింగ్ త్వరగా కోలుకోవాలని అభిలషించారు. చిన్న వయసులో నర్సింగ్ గుండెపోటుతో తీవ్ర అనారోగ్యానికి గురి కావడం పట్ల శ్రీనివాస్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఇటీవలి కాలంలో తరచూ జర్నలిస్టులు అనారోగ్యానికి గురి అవుతుండడం, కొందరు ప్రాణాలు కోల్పోతుండడం పట్ల శ్రీనివాస్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో నిత్యం ఒత్తిడికి గురయ్యే జర్నలిస్టులు తమ ఆరోగ్యాల పట్ల శ్రద్ధ చూపాలని సూచించారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో కోరుకుంటున్న శంషాబాద్ వి6 జర్నలిస్ట్ నర్సింగ్ కు ప్రెస్ అకాడమీతో పాటు యూనియన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డుల మంజూరు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# నగరనిజం

# జిల్లా అనుబంధం

## మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న చేగూర్ యువ నాయకుడు బంటారం మల్లేష్ గౌడ్










షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 30 నగర నిజం నందిగామ మండలం చేగూర్ గ్రామానికి కాంగ్రెస్ నాయకుడు బంటారం మల్లేష్ గౌడ్ తన అనుచరులతో కలిసి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. షాద్ నగర్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నేతలకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం అంజయ్య యాదవ్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్, తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ నాయకత్వాన్ని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గడిచిన రెండు సంవత్సరాలలో ఎలాంటి అభివృద్ధి చేసిందో ప్రజలు గమనిస్తున్నారని, కేసీఆర్ లేని లోటు మన కళ్ళ ముందు కనిపిస్తుందని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలు గులాబీ పార్టీ మద్దతుదారులు భారీ మెజార్టీతో గెలుపొంది గ్రామపంచాయతీల పీటలపై కూర్చుంటారని స్పష్టం చేశారు. గులాబీ పార్టీలో చేరిన వారిలో మంగళి చంద్రమౌళి, మరికల్ నరేష్ గౌడ్, సోలిపేట వేణు, మలపురం సుమన్, శ్రీకాంత్ గౌడ్, బంటారం వెంకటేష్ గౌడ్, కారటి శ్రీను యాదవ్, సోలిపేట అభి,మరికల్ దినేష్, పబ్బె జంగయ్య, రేనట్ల కార్తీక్ గౌడ్, దతగల యాదగిరి, బండ్ల రమేశ్, బోల్గాం ప్రవీణ్, గోష్టి శివ, వెంకట్ స్వామి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మండల అధ్యక్షులు పద్మా రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ విఠల్, మాజీ సర్పంచులు శ్రవణ్ పట్వారీ, జెట్ట కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సమతా మూర్తి కేంద్రంలో చిన్న జీయర్ స్వామి పరుగు పందెం

**ఈక్వాలిటీ రన్ - 2025 ను ప్రారంభించిన త్రిదండి చిన్న జీయర్ స్వామి**

**రన్నర్ల తో కలిసి పరుగు పందెం లో పాల్గొన్న చిన్న జీయర్ స్వామి**

**ఔత్సాహికుల్లో ఉత్సాహం నింపిన స్వామీజీ**





రాజేంద్రనగర్,నవంబర్ 30(నగరంనిజం ప్రతినిధి):నిత్యం వేద పారాయణం.... భక్తుల ప్రవచనాలు, మంగళ శాసనాలతో క్షణం తీరిక లేకుండా గడిపే త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి పరుగు పందెంలో పాల్గొని అందరిలో జోష్ నింపారు. యువకుడిలా మారిపోయి చిన్నారులతోపాటు ఔత్సాహికులతో కలిసి పరుగు పందెంలో పాల్గొన్నారు. దీంతో పరుగు పందెంలో పాల్గొన్న ఔత్సాహికుల్లో ఉత్సాహం నెలకొంది. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని ముచ్చింతల్ సమతా మూర్తి కేంద్రం వద్ద ఆదివారం సాయంత్రం ఈక్వాలిటీ రన్ - 2025 ను అట్టహాసంగా నిర్వహించారు. త్రిదండి చిన్న జీయర్ స్వామి మంగళ శాసనాలతో ఈ క్వాలిటీ రన్ ను ప్రారంభించారు. అంతేకాకుండా ఔత్సాహికులతో కలిసి నేను సైతం అంటూ పరుగు పందెంలో పాల్గొని అందరిలో ఉత్సాహం నింపారు చిన్న జీయర్ స్వామి. ఆహారపు అలవాట్లు మారుతుండడం..... శారీరక శ్రమకు దూరమవుతుండడంతో మానవుడు అనేక రోగాల బారిన పడుతున్నాడని స్వామీజీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త పడాలని, ఇందుకోసం ప్రతిరోజు వ్యాయామం చేయాలని సూచించారు. మరోవైపు శ్రీరామనగరంలో అంధ విద్యార్థుల కోసం నేత్ర విద్యాలయం, మహిళల కోసం ఆరోగ్య వికాస్, గిరిజన పిల్లల కోసం గిరిజన పాఠశాల ఇలా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను విజయవంతంగా కొనసాగిస్తున్న వికాస తరంగిణి బృందాన్ని ఈ సందర్భంగా చిన్న జీయర్ స్వామి అభినందించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో ఈ క్వాలిటీ రన్ -2025 లో పాల్గొన్న ఔత్సాహికులను త్రిదండి చిన్న జీయర్ స్వామి అభినందించారు.ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన వాలంటీర్లను అభినందించిన స్వామీజీ.... వాలంటీర్లతో పాటు ఈ క్వాలిటీ రన్ లో పాల్గొన్న రండర్లకు మంగళ శాసనాలు అందజేశారు.

# పోతారం గ్రామపంచాయతీలో నామినేషన్ల సందడి

**సర్పంచ్, వార్డ్ మెంబర్ల నామినేషన్లు దాఖలు - పోతారం రాజకీయాల్లో ఊపందుకున్న ఎన్నికల వేడి**

**పోతారం గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డ్ మెంబర్ పదవుల నామినేషన్ల దాఖలు కార్యక్రమం శనివారం ఉత్సాహంగా సాగింది. సర్పంచ్ అభ్యర్థిగా పుట్ట వినోదా మహేందర్ నామినేషన్ పత్రాలు సమర్పించారు.**



మెదక్ బ్యూరో: నగర నిజం: మొత్తం 8 మంది వార్డ్ సభ్యులు కూడా తమ నామినేషన్లు దాఖలు చేశారు.వార్డ్ మెంబర్ అభ్యర్థులు:మందా యాదగిరి,మనే లక్ష్మిమొన్న సురేష్షర్మిల పవన్ గౌడ్ సంఖ్య శ్రీకాంత్ ఇమ్మడిఇమ్మడి దుర్గమ్మబడిగోలు మాధవిమంచి సాయి కుమార్అభ్యర్థులు అందరూ ఎంపీడీవో కార్యాలయంలో అధికారుల సమక్షంలో తమ నామినేషన్ పత్రాలు సమర్పించుకున్నారు



మెదక్ బ్యూరో: నగర నిజం: .మ్రనోహరాబాద్ మండలనీ కొండాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నూకల సాయిరాం నామినేషన్ దాఖలు చేసిన జరిగింది అని మీడియాతో తెలిపారు.

# ఓమ్లా నాయక్ తండా బిఆర్ఎస్ నాయకుడు నరేష్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

## కండువా కప్పి ఆహ్వానించిన డిసిసి అధ్యక్షులు ధారాసింగ్





నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 30:తాండూర్: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ దూసుకుపోతుందని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధారాసింగ్, పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు రాథోడ్ సుమిత్ర పేర్కొన్నారు. ఆదివారం డిసిసి అధ్యక్షులు ధారాసింగ్, బాబు సింగ్, సుమిత్ర రాథోడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఓమ్లా నాయక్ తండాకు చెందిన బీఆర్ఎస్ నాయకులు నరేష్ కుమార్ జాదవ్ తో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు ధారాసింగ్ కాంగ్రెస్ కండువా కప్పి వారిని ఆహ్వానించారు. అనంతరం రాథోడ్ సుమిత్ర మాట్లాడుతూ.. గ్రామాలు, తండాలు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విధి, విధానాలు, కొనసాగిస్తున్న ప్రజా పాలనను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి క్యూ కడుతున్నారని అన్నారు.కాంగ్రెస్ లో చేరిన వారిలో నరేష్ తో పాటు మిథున్, సంజీవ్, రాందాస్, పరుశురాం, శంకర్, హాంజీ,తదితరులు ఉన్నారు.

# కొనాయిపల్లి గ్రామంలో నామినేషన్ల సందడి

## సర్పంచ్ అభ్యర్థిగా మన్నే కళ్యాణ్ నామినేషన్ దాఖలు



మెదక్ బ్యూరో: నగర నిజం : జిల్లా మనోహరాబాద్ మండల పరిధిలోని కొనాయిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి మన్నే కళ్యాణ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆయన నామినేషన్ ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు.నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పలువురు స్థానిక నేతలు పాల్గొన్నారు. వారిలో మాజీ సర్పంచ్లు సుధాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పాండు,వైస్ ఎంపీపీ విట్టల్ రెడ్డి,దుర్గం దశరథ గౌడ్, వడ్ల మల్లేష్, పోతురాజు కుమార్, మోహన్ రెడ్డి, రమేష్,దుర్గం భానుచందర్ గౌడ్, దుర్గం శ్రావణ్,మాన్య మహేష్, శెట్టి నరసింహులు, శెట్టి రామచంద్ర,మన్నె శ్రీనివాస్, సురేష్, సిహెచ్ గణేష్, సిహెచ్ ఆర్ దినేష్,వై భాగ్యరెడ్డి, విశాల్ తదితరులు ఉన్నారు.గ్రామంలో నామినేషన్ దాఖలుతో ఎన్నికల వేడి మరింతగా పెరిగింది.

# కుచారం గ్రామంలో నామినేషన్ సందడి

## సర్పంచ్ అభ్యర్థిగా రాజనాల చిత్ర , రఘు కుచారం నామినేషన్ దాఖలు



మెదక్ :నగర నిజం:కుచారం గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి రాజనాల చిత్రం , రఘు కుచారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమానికి గ్రామ ప్రజలు భారీ ఎత్తున హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, ఎంపీటీసీ నర్సింలు గౌడ్, ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ విలేజ్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయి రెడ్డి, మధు, ఎస్సీ కమ్యూనిటీ అధ్యక్షుడు నారం రాజు, నారం జగపతి, నారం జిన్న రాజు, నారం సందీప్, దశరథ తదితరులు పాల్గొన్నారు.మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై అభ్యర్థికి మద్దతు తెలిపారు.

# ఎన్నికల ఖర్చులు తప్పనిసరిగా జీరో బ్యాంకు ఖాతా నుండి మాత్రమే - అభ్యర్థులకు కీలక సూచన

వలిగొండ, నవంబర్ 30( నగర నిజం )2వ సాధారణ ఎన్నికల-2025 నేపథ్యంలో గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ప్రతీ సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థి తమ పేరుతో జీరో బ్యాలెన్స్ బ్యాంకు ఖాతా తప్పనిసరిగా ఓపెన్ చేసుకోవాల్సిందిగా అధికారుల ద్వారా సూచనలు జారీ అయ్యాయి. ఎన్నికలకు సంబంధించిన వ్యయాలన్నీ ఈ ఖాతా ద్వారానే నిర్వహించాలి అని స్పష్టం చేశారు.ఖాతా ప్రారంభించడంలో ఏదైనా బ్యాంక్ మేనేజర్ నిరాకరించిన పక్షంలో వెంటనే హెల్ప్‌లైన్ నంబర్ 8333979578 (యాదాద్రి-భువనగిరి)కి సమాచారం అందించాలనీ తెలియజేశారు. ఎన్నికల ఖర్చుల వ్యవహారంలో పారదర్శకత కోసం ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

# వలిగొండలో ఎన్నికల ఏర్పాట్లు సమీక్ష








వలిగొండ: నవంబర్30( నగరనిజం )వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల, రెడ్లరేపాక, లోతుకుంట గ్రామాల్లో ఎన్నికల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలెందర్ రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు.రాబోయే 2వ సాధారణ ఎన్నికల-2025 నేపథ్యంలో గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ ఏర్పాట్లు, సిబ్బంది నిర్వహించిన పనితీరును వారు సమీక్షించి ప్రశంసించారు. ప్రతి దశలో పారదర్శకత, చట్టబద్ధత, శాంతియుత వాతావరణం కొనసాగేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఎన్నికల సమయంలో తలెత్తే ప్రతికూల పరిస్థితులను ముందుగానే గుర్తించి, తగిన చర్యలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల నిర్వహణ సిబ్బందికి కలెక్టరు ఆదేశించారు.

# శంషాబాద్ మండలంలో ముగిసిన నామినేషన్ల పరిశీలన

**21 సర్పంచ్ స్థానాలకు బరిలో 104 మంది అభ్యర్థులు**

**తిరస్కరణకు గురైన 51 నామినేషన్లు**

**190 వార్డు స్థానాలకు బరిలో 626 మంది అభ్యర్థులు**





రాజేంద్రనగర్,నవంబర్ 30 (నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని 21 గ్రామపంచాయతీలకు సంబంధించి నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పూర్తయింది. 21 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు 104 మంది అభ్యర్థులు బరిలో ఉండగా....190 వార్డు స్థానాలకు మొత్తం 626 ముందు అభ్యర్థులు బరిలో ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. మరోవైపు సర్పంచ్ స్థానాలకోసం 155 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.... అందులో నుండి 51 నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు ఆదివారం సాయంత్రం అధికారులు ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని 21 గ్రామపంచాయతీ స్థానాలకు తొలి విడతగా డిసెంబర్ 11వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. అయితే 21 సర్పంచ్ స్థానాలకు మొత్తం 155 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా.... 190 వార్డు స్థానాలకు 761 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు అధికారులు వెల్లడించారు.అయితే శనివారం నాటితో నామినేషన్ల పర్వానికి తెరపడగా ఆదివారం నాడు నామినేషన్ల పరిశీలన నిర్వహించారు. ఈ నేపథ్యంలో 21 గ్రామపంచాయతీలకు 155 మంచి అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా వివిధ కారణాలతో అందులో నుండి 51 నామినేషన్లను తిరస్కరించడం జరిగిందని ఎన్నికల అధికారులు ప్రకటించారు. మరోవైపు 21 గ్రామ పంచాయతీల పరిధిలో 190 వార్డు స్థానాలకు గాను 761 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా... అందులో నుండి 135 నామినేషన్లు తిరస్కరణలకు గురైనట్లు అధికారులు ప్రకటించారు. అయితే బరిలో ఉన్న అభ్యర్థులకు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ తర్వాత పోటీలో ఉండే అభ్యర్థులకు గుర్తులు కేటాయించడం జరుగుతుందని అధికారులు వెల్లడించారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

## ములుగు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో



ములుగు మండలం, నవంబర్ ,30,(నగర నిజం): మండల కేంద్రమైన ములుగుకు చెందిన గంగలమైన ఎల్లం, పొట్టి చంద్రమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకొన ములుగు సర్పంచ్ అభ్యర్థి తిగుళ్ల కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబాలకు పదివేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యుడు సలీం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు కుతాడి శ్రీనివాస్, వాజిద్ పాషా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్. కృష్ణారెడ్డి, కడపల్ల నరసింహారెడ్డి, కామునికంతల రాములు, డాకం రవి, దర్శనం పెద్దులు, జాఫర్ పాషా, కాశమైన ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ జన్మదిన వేడుకలు

**రాజ్ భూపాల్ గౌడ్ కు అభినందనలు తెలిపిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు తోపాటు పార్టీ నేతలు**





రాజేంద్రనగర్,నవంబర్ 30(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పాల్మాకుల్ గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం నాడు రాజ్ భూపాల్ గౌడ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు సహా పార్టీకి చెందిన పలువురు రాష్ట్ర జిల్లా స్థాయి నేతలు అభినందనలు తెలిపారు. మరోవైపు భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి, అంజన్ కుమార్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు చేవెళ్ల మహేందర్, పార్టీ రంగారెడ్డి జిల్లా సీనియర్ నేతలువై.శ్రీధర్, మల్లారెడ్డి, కొమురయ్య,కొండా పరమేష్ గౌడ్, జయానంద రెడ్డి అలియాస్ చిన్న తదితర నేతలు సైతం జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు.దేవుడి ఆశీస్సులతో రాజ్ భూపాల్ గౌడ్ నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలని, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని నేతలు ఆకాంక్షించారు.ం

# నేత్రదానం మహాదానం - నంగునూరి సత్యనారాయణ-




గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , నవంబర్,30,(నగర నిజం): గజ్వేల్ పట్టణంలోని ఆర్యవైశ్య సీనియర్ నాయకుడు గుడాల శ్రీహరి అకాల మరణం చెందారు.ఈ విషయం తెలుసుకున్న గజ్వేల్ మాజీ ఉప సర్పంచ్, కొమరవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ మరియు దొంతుల సత్యనారాయణ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో, గజ్వేల్ ఐ క్లినిక్ డాక్టర్ల పర్యవేక్షణ లో కీర్తి శేషులు గుడాల శ్రీహరి నేత్రాలు డాక్టర్స్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

# పిడిచెడ్ సర్పంచ్ అభ్యర్థిగా అశోక్ రెడ్డి



గజ్వేల్ మండలం, నవంబర్ ,30,(నగర నిజం): గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి బలపరిచిన పిడిచెడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా అశోక్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించినందుకు నర్సారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మొట్ట మొదటిసారిగా మా గ్రామమైన సర్పంచ్ అభ్యర్థిగా అశోక్ రెడ్డి బరిలో ఉన్నాను. నా యొక్క గెలుపు కోసమే మా యువత ముందుకు వచ్చారని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని, గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని అందరికీ అందుబాటులో ఉంటానని ప్రజా సమస్యల పట్ల అనుభవం పనిచేసే తత్వం సమాజసేవే లక్ష్యంగా ముందుకు సాగుతానని అన్నారు. మాకు మా వార్డ్ మెంబర్లు అందరికీ మీ అమూల్యమైన ఓటు వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గజ్వేల్ మండలంలో ప్రతి ఇంటికి అందుతున్నాయని తెలిపారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం మన్నారు గత ప్రభుత్వం మూలంగా గ్రామంలో అభివృద్ధికి నోచుకోలేనని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధికారం వచ్చిన రెండు సంవత్సరంలోనే అనేక అభివృద్ధిని చేపట్టినట్లు తెలిపారు.

# గజ్వేల్‌లో దొంగతనం కేసు ఛేదింపు నిందితుడి అరెస్ట్




గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , నవంబర్ ,30,(నగర నిజం): గజ్వేల్ పట్టణంలో చోటుచేసుకున్న దొంగతనం కేసును గజ్వేల్ పోలీసులు ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేశారు. చోరీ చేయబడిన సొత్తు మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారుతేదీ 26.11.2025 నాడు మధ్యాహ్నం పూట, నేరస్థుడు పొత్తుల నాగరాజు ఫిర్యాదుదారుడైన నరసయ్యను గజ్వేల్‌లోని మంజునాథ వైన్స్ వద్ద కలిశాడు. మద్యం తాగిపిస్తానని నమ్మించి, నరసయ్యను జాలిగామా రోడ్డు వైపున ఉన్న చెట్లపొదల్లోకి తీసుకువెళ్లాడు. అక్కడ మద్యం తాగించిన తర్వాత, ఫిర్యాదుదారుడు కొద్దిగా మత్తులోకి వెళ్లగా, అతనిపై ఉన్న ఆభరణాలను దొంగిలించాడు. దొంగిలించబడిన సొత్తు:రెండు వెండి కడియాలురెండు వెండి ఉంగరాలుఒక్క బంగారు బాలి పోగు (బరువు అందాజా 2.5 (గ్రాములు)దొంగతనం చేసిన తర్వాత నిందితుడు పొత్తుల నాగరాజు అక్కడి నుండి పారిపోయాడు.ఈ విషయంపై ఫిర్యాదుదారుడు నరసయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పకడ్బందీగా దర్యాప్తు నిర్వహించిన పోలీసులు, నేరస్థుడు పొత్తుల నాగరాజును అరెస్ట్ చేయనైనది.నేరస్థుడి నుండి దొంగలించబడిన సొత్తు 1.రెండు వెండి కడియాలు, 2.రెండు వెండి ఉంగరాలు (మొత్తం వెండి 30 తులలు), 3.ఒక్క బంగారు బాలిపోగు (2.5 గ్రాములు), మరియు నేరానికి ఉపయోగించిన సెల్ ఫోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.కేసు ఛేదింపులో ప్రతిభ కనబరిచిన గజ్వేల్ అడిషనల్ ఇన్‌స్పెక్టర్ చెట్టుక్రింద ముత్యం రాజు, ఎస్.ఐ. ఎ. మల్లారెడ్డి లను, అలాగే పోలీస్ కానిస్టేబుళ్లు రవి, సురేందర్, దివ్య, వెంకటేష్, నాగేష్ లను గజ్వేల్ ఏ.సి.పి. నరసింహులు ప్రత్యేకంగా అభినందించారు.పోలీసులు ఎప్పుడూ ప్రజల రక్షణకు అందుబాటులో ఉంటారని, అపరిచితులను గుడ్డిగా నమ్మవద్దని గజ్వేల్ ఇన్‌స్పెక్టర్ రవి ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు.

# తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ






నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 30: వికారాబాద్ జిల్లా తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజలో స్వామి భక్తులు ఆలపించిన భజన, భక్తి గీతాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నది. 18 మెట్ల స్వామి పడిని రంగురంగుల పూలతో కలశాల దీపాలతో అందంగా అలంకరించారు.ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనలో మంత్ర ముగ్ధులయ్యారు .పడిపూజ కార్యక్రమాన్ని పురస్కరించుకొని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, తాండూరు నియోజకవర్గ పలు పార్టీల నాయకులు, అయ్యప్ప స్వాములు, భక్తులు అధికంగా పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి బాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు..



# వనస్థలిపురంలో ఆధ్యాత్మిక వేడుకలు, సంస్కరణ సభ, గీతా జయంతి విజయోత్సవ సభలో పాల్గొన్న : కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి






ఎల్బీనగర్, నవంబర్ 30, (నగర నిజం) బి.యన్. రెడ్డి నగర్ డివిజన్ సచివాలయ నగర్‌లోని శ్రీ కన్వెన్షన్ హాల్లో వనస్థలిపురం భక్త సమాజం ఆధ్వర్యంలో ఈ రోజు నిర్వహించిన ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, వేదాంత విద్యా విశారదులు పండిత మధుసూదన ఓజా అనియములు శ్రీమాన్ శ్రీ మత్తిరుమల వెంకట వాసుదేవచార్యుల సంస్కరణ సభ కార్యక్రమంలో బి.యన్. రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కే మూర్తి మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు. తదనంతరం వనస్థలిపురం డివిజన్ శ్రీ శ్రీనివాసపురం కాలనీ సంక్షేమ సంఘం భవనంలో భక్త సమాజం మరియు కాలనీ సంక్షేమ సంఘం సంయుక్తంగా నిర్వహించిన గీతా జయంతి శ్లోక వ్రాతపరీక్ష పోటీల విజయోత్సవ సభలో కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ పి.టి.జి.వి. రంగాచార్యులు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో కాలనీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మంగపతి రావు, అప్పారావు, శ్రీరాములు, కృష్ణాది శేషు, పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు చిన్న యాదవ్, భార్గవ్, దిలీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఒగ్రామ అభివృద్ధే లక్ష్యంగా అక్కారం సర్పంచ్ అభ్యర్థి గౌలికార్ శ్రీవాణి హనుమంతు



గజ్వేల్ మండలం, నవంబర్ 30,(నగర నిజం): అక్కారం గ్రామం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గౌలి కార్ శ్రీవాణి హనుమంతు సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలిపారు .ఈ సందర్భంగా శ్రీవాణి మాట్లాడుతూ అక్కారం గ్రామ ప్రజలు నన్ను గెలిపించి ఆశీర్వదించాలని అన్నారు. ఇంతకుముందు కానీ అభివృద్ధి ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, రైతు రుణమాఫీ, వంటి పథకాలు ప్రతి ఒక్క నిరుపేదకు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గ్రామ అభివృద్ధికై ఎల్లవేళలా పనిచేస్తానని దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలు అధిక సంఖ్యలో ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ యాదగిరి, గ్రామ అధ్యక్షులు రాజు యాదవ్, నాయకులు రిప్పల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి పాతూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి బురుసు కింది భారతి శ్రీనివాస్



మర్కు క్ మండలం, నవంబర్ ,30,(నగర నిజం): పాతూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పాములపర్తి క్లస్టర్ లో నామినేషన్ దాఖలు చేసిన బురుసు కింది భారతి శ్రీనివాస్ వారితోపాటు 8 మంది వార్డు మెంబర్లు అధికారులు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాతూరు గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని ప్రజలు సహకరించి మీ అమూల్యమైన ఓటు మాకు వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దేవిని చంద్రయ్య, భాస్కర్, ఐలేని, మహేందర్, నర్సింహులు, మల్లేశం, బలరాం, రామచంద్రం ,స్వామి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# హయత్‌నగర్‌లో వి.వి కార్ వాషింగ్ సెంటర్ ఘన ప్రారంభం






హయత్ నగర్, నవంబర్ 30, (నగర నిజం) హయత్‌నగర్ కట్ట మైసమ్మ కాలనీలో కొత్తగా ఏర్పాటు చేసిన వి.వి కార్ వాషింగ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, హయత్‌నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్, హయత్‌నగర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు చెన్నగౌని రవీందర్ గౌడ్, బీఆర్ఎస్ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నగౌని శ్రీధర్ గౌడ్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, "స్థానికంగా చిన్న వ్యాపారాలు, సేవల రంగాలు అభివృద్ధి చెందడం ప్రగతికి కీలకం. ఇలాంటి సెంటర్లు యువతకు ఉపాధి అవకాశాలను పెంపొందించడమే కాక, కాలనీలో అవసరమైన సదుపాయాలను కూడా అందిస్తాయి. హయత్‌నగర్ ప్రాంతంలో వ్యాపారాభివృద్ధి, సామాజిక సేవలను ప్రోత్సహించడం మా ప్రధాన లక్ష్యం. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, స్థానిక కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.